# గుండెల్లో రైళ్ళు

పులికంటి కృష్ణారెడ్డి



సుందరంవాళ్ళ ఇంటికి వచ్చాడు!

మా ఇల్లు రాజభవనం కాదు. మంత్రి వరేణ్యుని సౌధరాజం కాదు. కనీసం ఒక శాసనసభా సభ్యుని బంగాళా అయినా కాదు!

సుందరం కూడా ఒక మహాత్ముడు కాదు. మంత్రివరేణ్యుడు అసలే కాదు. కనీసం ఒక పెద్ద అధికారి! — అంటే అదీగాదు.

మాది ఒక సామాన్య మయిన ఇల్లు. సుందరం అంతకంటే సామాన్యుడయిన మనిషి!! సామాన్య మయిన ఇంటికి ఒక సామాన్యుడు రావడంలో అబ్బు మేమిలేదు. సామాన్యమయిన ఇంటికి సామాన్యుడు వచ్చినప్పుడు మేళతాళాలుండవు. పూర్ణకుంభస్వాగతాలు ఉండవు. మందీ మార్బలం ఆవలుండదు — స్వాగతం పలకడానికి సాగనంపడానికీ— అందు వల్ల ఎవరి దృష్టి అటు పడదు.

పలికడకు తన్ను గూర్చి పలికడకు నిగ్గురు కడకున్... ఇలా ఎవరెవరి దగ్గరికో రిక్త హస్తాలతో వెళ్ళ గూడదని సెలవిచ్చిన మహనీయులు ఆ జాబితాలో మిత్రుడిని కూడా చేర్చారు.

సుందరం నాకు మిత్రుడే! — అంతమాత్రాన అతడెప్పుడు నా వద్దకు రిక్త హస్తాలతో వచ్చిన పాపాన పోలేదు. ముక్కు మూడుండబ్బా ముచ్చటగా చేతుల్లో అమరి ఉంటే — రిక్త హస్తాలతో వచ్చాడని చెప్పడం పాపం.

అసలు పాపమేదో పుణ్యమేదో మనకు తెలి యదు. తెలియజెప్పడానికి ప్రయత్నించిన మహాత్ములకు నిరాశే ఎదురయింది. అయితే 'అయ్యో పాపం!' అని మాటల్లో అన గల సహృదయత మనలో ఇంకను మిగిలి ఉంది. అవకాశం చిక్కినప్పు

# అందంచిందే, శుభ్రమైన నల్లని జుట్టుకు అవసరం- కెఎమ్‌పి కొబ్బరినూనె ఇచ్చే సంరక్షణ.

కెఎమ్‌పి కొబ్బరినూనెలో ప్రకృతిలోగల విశిష్టత ఉంది. వెండిలా తెల్లని ప్రతి నూనె చుక్కాగూడా మీ జుట్టుని కుదుళ్ళనుంచి కొనలదాకా పెంపొందిస్తుంది. శీతాకాలంలో చుండ్రును దూరంచేస్తుంది; వేసవిలో, చర్మాన్నీ, జుట్టునూ ఎండనుంచీ, వేడినుంచీ కాపాడుతుంది. దాంతో యిక మీ జుట్టు శుభ్రంగా, తీరుగా, దువ్వుకోడానికి వీలుగా ఉంటుంది. రోజంతా.

“కెఎమ్‌పి. నేను అచ్చంగా సొంతంగా కోరుకునేది.”

కె. ఆర్. విజయ




maa KMP 6 TEL A/


డయినా ఆ మాటల్ని వాడుకోనక పోతే వ్యక్తిత్వం దెబ్బతినే ప్రమాదముంది. అందువల్ల 'పాపం! పుణ్యం!' అనే మాటలు వాటి విలువలతో నిమిత్తం లేకుండా దొరలిపోతుంటాయి!

సుందరం వచ్చాడు. చాప మీద చతికిల బడ్డాడు. చిటికెడు పొడుం పట్టిస్తూ 'మీ కవులు చాలా మోసగాళ్ళురా!' అన్నాడు.

నేను అప్పుడే అన్నాను — సుందరం వస్తే ఏదో తెస్తాడని. వచ్చీ రావడంతోటే నా మీద ఒక ప్రయోగం చేశాడు. అది ముక్కు పొడుం కంటే ఘాటుగా నసాళానికెక్కింది. ఏదో ఒక పార్టీ పేరు మీద గెలిచి పదవీ వ్యామోహాలతో పార్టీ ఫిరాయించే రాజకీయ నాయకులు మోసగాళ్ళు కారా?...ఓటు విలువల్ని నోటు విలువలతో ముడివేసే ప్రజలు మోస గాళ్ళు కారా?... ప్రజల సొత్తుతో వైద్య విద్య నభ్యసించి 'వైద్యో నారాయణో హరి' అని పేరంది జీతం పేర నెలనెలా నాలుగంకెలకు పలుగా జేబుల్లో కుక్కుకొంటూ రోగి నారాయణ సేవ చేయవలసిన డాక్టర్లు కుంటి సాకులతో సమ్మె చేస్తున్నారంటే— ప్రజల దృష్టిలో వాళ్ళకంటే మోసగాళ్ళున్నారా? మరి సుందరం కవుల మీద విరుచుకపడ్డాడే?—

“ఒరేనాయనా! నీ ఇంట్లో కూర్చోవడానికి ఈ చిరిగి చాప మినహాయిస్తే కుర్చీలేదు. మరి కూర్చుండయింట్లో కుర్చీలు లేనప్పుడు ప్రణయాంకాలు సిద్ధపరచడం కవుల కలవాటు గదా? ప్రణయాంకం సంగతి దేవుడెరుగును కానీ — పలకనయినా పలకవేమిరా? — కార్లోకంటే దర్జాగా కాలికి కాలు కొట్టుకుంటూ వస్తే! అసలు మీ కవులు ఒకటి మాట్లాడుతూ ఉంటారు. మరొకటి ఆలోచిస్తుంటారు అది మోసగాళ్ళ లక్షణం!”

తేలిగ్గా నిట్టూర్చాను — నా మీద వాడి ప్రయోగం తేలిపోయేసరికి!

“అప్పుడప్పుడు మీ కవులు వూహాగానాల్లో విహరించినా ఒక్కొక్కప్పుడు పచ్చి నిజాలు పలుకుతుంటారురా!”

ఇంతవరకే మోసగాళ్ళన్నాడు. ఇప్పుడేమో పచ్చి నిజాలు పలికే ప్రబుద్ధులంటున్నాడు. వాడి ధోరణి అర్థం కాక చేస్తున్నపని నిలిపి వాడి వైపే చూస్తున్నాను.

“అప్పుడప్పుడు మీరు రాస్తుంటారు గుండెల్లో రైళ్ళు పరుగెత్తినట్లయిందని! — ఆ ప్రయోగాన్ని చదివి నవ్వుకొనే వాడిని. ఎందుకంటే— అతిశయోక్తులకు హద్దులుండాలి. మీ కవుల యుగంలో అతిశయోక్తుల యుగం దాటి పోయింది. అతి వాస్తవంలో మనం గమిస్తున్నాం. అలాంటప్పుడు గుప్పెడు గుండెల్లో రైళ్ళు పరుగెత్తడమంటే — ఆ గుండె మదరాసు రైల్వే స్టేషనంత ఉండాలి. లేకుంటే అంతర్జాతీయ యాత్రాస్థలంగా పేరు గాంచినా ఎదుగూ బొదుగూ లేకుండా ఉ ఈ తిరుపతి స్టేషనంతయినా ఉండాలి. ఈ తలంపుతో నిజంగా పిరగబడి నవ్వుకొనే వాడిని!...కానీ...”

కాసేపు ఆగాడు. మనిషి గంభీరంగా మా

పోయాడు. దృష్టి ఎటోగా ఉంది. వింతగా వాడి వైపు చూస్తున్నాను.

"కానీ!... ఇప్పుడర్థమవుతుందిరా గుండెల్లో రైళ్ళు పరుగెత్తడమంటే!" — ఒక మహత్తర సత్యాన్ని చాటిన మహర్షిలా అన్నాడు.

ఈ సారి విరగబడి నవ్వడం నా వంతు అయింది!

"నవ్వులాట గాదురా! నిజంగా గుండెల్లో రైళ్ళు పరుగెత్తడమంటే ఇప్పుడు బాగా అర్థ మవుతోంది."

"చూడు సుందరం! పొలాన్ని మడకబెట్టి దున్నితే కాని పంట యోగ్యం కానట్లు గుండెల్లో రైళ్ళు పరుగెత్తితే కానీ లోకం పోకడ అవగాహన కాదు. లోకం పోకడ అవగాహన కావడ మంటే — అది రచయితల లక్షణం. నిన్ను మన సారా అభినందిస్తున్నాను. నువ్వు రచయితవు కాబోతున్నావు కాబట్టి!"

"బాబ్బాబూ! నీకు పుణ్యముంటుంది. ఆ మాట మాత్రం అనవద్దు. ఎందుకంటే — ఒక వేళ నువ్వన్నట్లు నేను రచయితనయితే రాసి అటు పత్రికల వాళ్ళనీ, రాయకుండా ఇటు ఇంట్లో వాళ్ళనీ ఏడిపించలేను!" అప్పటి కతడు ఒక మహా రచయిత కాబోతున్నట్లు — అయితే ఆ పరిస్థితిని మాత్రం భరించలేనట్లు బతిమిలాడాడు నాటక ఫక్కీలో!

నేను నవ్వకుండా ఉండలేక పోయాను. అయినా నిబ్బరించుకున్నాను.

"అది సరే సుందరం! గుండెల్లో పరుగెత్త మంటే అర్థమయిందంటున్నావే! ఎలా అయిందిరా?"

సుందరం అటు చూశాడు. ఇటు చూశాడు. ఇంతవరకు ఈ అందాల సౌధరాజాన్ని చూడని దేబెమొగంలా అంతటా కలయచూసి ఆ మూసట గోడల మీద దృష్టి నిలిపాడు.

ఏముంది గోడల మీద? — ఎప్పుడో కొట్టిన సున్నం పెళ్ళలు పెళ్ళలుగా ఊడి గోడంతా మరకలు మరకలుగా ఉంది. రాత్రి పూట నిద్ర పట్టక బుడ్డి దీపం వెలుగులో సాగించిన నల్లుల వేట ఫలితంగా నెత్తుటి మరకలు తెల్లటి బట్ట మీద ఎర్రని పువ్వుల్లా ఉన్నాయి. అందుకే అడిగాను. 'సుందరం బాబూ! ఇలాంటి గోడల్ని దేశ నాయకులు అలంకరించలేరు. నల్లుల పోరు పడలేక ఇక కమనీయ దృశ్యాలంటే— కడుపుల సంగతి చూచుకోలేక సతమతమవుతూండే గోడల నెవరు పట్టించుకొంటారు. మరి అక్కడ ఏముందని చూస్తున్నావ్?'

"గోడలకు చెవులున్నాయేమో అని!" ఎటో చూస్తూ మాటను సాగదీశాడు.

"నా కొంపలో గోడలకు చిల్లులున్నా — వాటికి చెవులు లేవా?" అన్నాను నవ్వుతూ.

"దేనికయినా మంచిది. అలా బయట పడదాం పదరా! అనినా వినినా గాలిలోనే కలిసి పోతుంది."

చాలా మంచి మాట అన్నాడు. నిజమే గదా? ఈ ప్రపంచములో ఎందరో మహానుభావులు!— ఏమేమి అంటున్నారో లోక కల్యాణం కోసం! ఎంద రెందరు రాజకీయ నాయకులు ఎన్నెన్ని అంటు న్నారో వేదిక లెక్కి ప్రగతి సాధన కోసం!! గాలి పుణ్యం కట్టుకో కుండా ఉంటే ఈ దేశాభ్యుదయం ఎలా ఉండేదో?—

అతడు ముందు, నేను వెనుకగా బయలుదేరాము.

మేమిద్దరం వీధిన పడ్డాము!

మాలాగా అప్పటికే చాలామంది వీధిన పడ్డారు!!

వీధిలో నడుస్తున్నాము. ఎవరి దారి వాళ్ళదిగా ఉంది. ఒకరినొకరు పట్టించుకునే స్థితిలో లేవు దేశగతులు. అదీ ఒకందుకు మంచిదే! ఎవరి మట్టుకు వాళ్ళు బాగు పడితే — దేశమంతా బాగుపడుతుంది. కానీ అదీ జరగడం లేదు. ఒకడు మూడడుగులు ముందుకు వేస్తే —మరొక్క అనుకూలుడు నాలుగడుగులు వెనక్కు లాగు తున్నాడు.

అయితే దేశాన్నే ముందుకు లాక్కొని పోతామని సమత మమతలను సాధిస్తామని శబ్ద ప్రసారక యంత్రాల ద్వారా నినాదాలతో చెవులు చిల్లులు పొడుస్తు న్నారు — ఎన్నికల ప్రచారానికి ఎగబడిన నాయ కులు, వాళ్ళ మోచేతి నీళ్ళు నాకే కార్యకర్తలు.

"ఈళ్ళకేం పొయ్యేకాలం వచ్చిందో! నిన్న గాక మొన్న సున్నం కొడితే ఈళ్ళ కోసరమే సుబ్బరం చేసిపెట్టినట్టు గోళ్ళమిందంతా ఏందేందో రాసి పారేసి వారు— గాడ్డి కొడుకులు!— ఈళ్ళ కొంపలమింద రాసుకునేది!... ఎవురొద్దన్నారు?"— అని దీర్ఘాలు తీస్తూ ఒక మగువ నినాదాల్ని పారకతో కొట్టి కొట్టి కడుగుతూ ఉంది.

గాడిద కొడుకులు!

ఈ మాట నా చెవుల్లో పడితే పడింది కాని, నిజంగా ఒక గాడిద చెవుల్లో పడి ఉంటే అదెంత బాధ పడేదో? కుప్ప తొట్లల్లోని తుక్కు కాగితాలతో పొట్ట నింపుకొని మానవసేవయే ధ్యేయంగా బతికే ఆ నాలుగ్గాళ్ళ ప్రాణి— 'అయ్యో! వీళ్ళా నా కొడుకులు!!' అని మధనపడి పోయేదేమో?

ఆ తలంపుతో నవ్వకూడదనుకొని కూడా పక పక నవ్వేశాను.


సుందరానికి కోపం వచ్చింది.

"నీ కంతా నవ్వులాటగా ఉంటుందిరా! అసలు నే నిప్పుడు వచ్చే వాడినేకాదు. కానీ— నే నీ వూళ్ళో ఉన్నంత కాలం ప్రతి విషయంలోనూ మనిద్దరికి చుక్కెదురే! మాటా ముల్లె సర్దుకొంటున్నాను. ఈ పొద్దో రేపో బయలుదేరబోతున్నాను. వూరువదిలి వదిలిపోయే లోపుగా కనీసం ఈ ఒక్క విషయంలో నయినా నీతో ఏకీభవించానని చెప్పి పోవడానికే వచ్చాను."

ఆశ్చర్యం నన్ను అడుగు ముందుకు వేయనీయ లేదు. ఆగి సుందరం వైపు చూశాను. చూస్తూ "వూరు వదిలి వెళ్ళుడమా?" అని అడిగాను సందేహంగా!

"ఇందులో సందేహించడానికి ఆవగింజంత అవ కాశం లేదు. వూరు వదిలి వెళ్ళవలసిందే! తప్పదు. అయితే అందరి ఉద్యోగుల మాదిరి ఏడు రోజుల తరవాత గాదు. ఉన్న పళంగా బయలుదేరాలి. దినం తిరగక ముందే అక్కడ చేరాలి."

ఆ మాట వినడంతో గుండె బరువెక్కింది.—







జీవనానికి మరింత కుతూహలాన్ని చేకూర్చి పెడుతుంది. ఒకాసా మీ శరీరంలో బలం, శక్తి తిరిగి సమకూర్చటానికి ఇందు శక్తివంతమైన 6 రసాయనిక పదార్థాలు, 6 ఖనిజములు, 10 అత్యావశ్యకమైన విటమినులు, అశ్వగంధ, యొహింబైన్ వంటి మొక్కల సారములు ఇమిడి వున్నాయి. ఒకాసా తీసుకోండి. జీవితం ఆనంద మయమౌతుంది.

ఇప్పుడు అనువైన కొత్త ప్యాక్‌లో

ఒకాసా

పేరెన్నికగన్న అన్ని మందుల దుకాణాలలోనూ దొరుకుతుంది.

ఒకాసావారి ఉచిత పుస్తకంకోసం వ్రాయండి:

OKASA CO. PVT. LTD.
P.O.Box No. 396, Bombay-400 001.

037

ఆత్మీయుడయిన మిత్రుడు దూరమవుతున్నందుకు!

"ఉన్నట్టుండి ఈ పరిస్థితి ఏర్పడడానికి కారణమేముయి ఉంటుంది? సుందరానికి పొరబాట్లు కు చాలా దూరమే! ఎలా జరిగి ఉంటుంది?' అన్న ఆలోచనలతో తలకూడ బరువెక్కి ఆశగా చూస్తూ ఉంది గుండె వైపు — అదే మయినా చెబుతుందేమో? — అని!

"అడుగులు భారంగా ముందుకు పడుతున్నాయి! సుందరం!

ఈ కాలంలో ఉండవలసిన మనిషి కాదు. ఆదేదో సత్తికాలం అనే కాలమొకటి ముందెప్పుడో ఉండినదట!—ఈనాటిని ఒకనాటితో పోల్చడానికి ప్రయత్నిస్తూ మా అవ్వ అంటూ ఉండేదిమాటిమాటికీ! నిజంగా అలాంటి కాలమే ఉండి ఉంటే ఆ కాలంలో ఉండవలసిన మనిషి సుందరం!


ఎవరయినా ఒక కప్పు కాఫీ యిస్తే ఎందుకు యిచ్చాడని గంటల తరబడి ఆలోచిస్తాడు. ఎవరయినా వో కప్పు కాఫీ అడిగితే—'ఎలా యివ్వాలి. నెల నడుమంతరపు రోజులే!' అని తల బద్దలు కొట్టుకుంటాడు.

న్యాయమని తోస్తే అన్యాయాన్ని ఎదుర్కొం


అలహాబాద్ బ్యాంక్‌లో నా డబల్ డిపాజిట్
రెండింతల లాభాన్ని ఇస్తుంది

అంటే నా డబ్బు రెండు
విధాలుగా పెరుగుతుంది:

అది నిజం, అలహాబాద్ బ్యాంక్ యొక్క డబల్ డిపాజిట్ రెండింతల లాభాన్ని కల్గిస్తుంది. నేను చాల వడ్డీని సంపాదించాను. ప్రతి క్వార్టరు యొక్క వడ్డీ నా అసలు మొత్తానికి కలుపబడుతుంది. అందువలన రాబోయే క్వార్టరులో ఎక్కువ డబ్బుపై వడ్డీ కట్టబడుతుంది.



★ డిపాజిట్ చేయుటానికి గరిష్ఠ పరిమితి 10 సం॥లు, 1000 రూ లగుణికాల్లో
★ బ్యాంక్ డిపాజిట్‌పై మరియు నిర్ధారిత పెట్టుబడులతో సహా వచ్చు వార్షికం॥ రూ 3000 వరకు ఆదాయపన్నునుండి మినహాయింపు
★ మరియు బ్యాంక్ డిపాజిట్లు, నిర్ధారిత పెట్టుబడులు రూ 1,50,000 వరకు సంపద పన్నునుండి మినహాయింపు
★ ప్రతి సం॥ ఆర్జించిన వడ్డీకి సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది.

అలహాబాద్ బ్యాంక్‌ను మీ పొదుపు మొత్తాలను రెండింతల లాభంగా మార్చనివ్వండి. వివరాలకొరకు దగ్గరలోనున్న బ్రాంచిని దర్శించండి.

అలహాబాద్ బ్యాంక్
మీ స్వంత బ్యాంకు
(గవర్నమెంటు ఆఫ్ ఇండియావారి సంస్థ)

U-AB-4 Tel

టాడు. అన్యాయం మున్నచోట ఆరు నూరయినా అబ్బబ్బలు దిగివచ్చినా అవునంటే కాదంటాడు.

ఒక్కమాటలో చెప్పాలంటే—సుందరం చాలా మంచి మనిషి!

ఆ మంచి మనిషికి మార్పు రావడానికి కారణమేమి?

నా మథన సుందరానికి అవగాహన అయినట్లుంది.

'ఈ కాలపు మనిషిగా ఉండి నువ్వు కూడా మథన పడడమా?' అన్నట్లు ఓ నవ్వు నవ్వాడు సుందరం. అన్నిటికీ అతీతమయిన ఓ మహా వేదాంతి నవ్వే నవ్వు అది! ఆ నవ్వును అర్థం చేసుకొనడానికి ప్రయత్నిస్తూ అతడి వైపు చూశాను.

"చూడు బాబూ! యిప్పుడు నిన్ను రెండు విషయాలు మథనపెడుతున్నాయి. ఒకటేమో — గుండెల్లో రైళ్లు పరుగెత్తడమంటే అర్థమేమిటంటున్నాడే? ఎలా అని! మరొక్కటేమో—ఉన్నట్లుండి ఈ వూరినుండి బదిలీ కావడానికి కారణమేమిటని!"

సుందరం లోకజ్ఞానం కలిగిన మనిషి. అవగాహనలో అతడు ఆవగింజంత పాల్లుపోలేదు.

"ఈ రెండు విషయాలకు పరస్పరాశ్రయముంది. అంటే—ఒక్క విషయాన్ని వివరిస్తే అందులోనే మరొక్క విషయానికి సమాధానం దొరుకుతుంది.."

అదే నేను వినవలెనని కుతూహల పడుతున్నాను!

"మిత్రమా! వారం రోజుల క్రిందటి మాట! అంతకు వారం రోజులు ముందే మా శాఖా మంత్రివరేణ్యులు ఈ ప్రాంతాన్ని సందర్శించడానికి వస్తున్నట్లు తంతిమీద తంతి వచ్చింది."

ఇది చాలా సహజమయిన విషయమే!—మంత్రులు వస్తారు. వచ్చిన ప్రాంతాల్ని సందర్శిస్తారు. చూడడానికి సందర్శించడానికి తేడా వాళ్లకు బాగా తెలుసు. వెనువెంట ఆ శాఖకు సంబంధించిన అధికారులంటే కొనసాగించవలసిన కార్యక్రమాల్ని ఓ కొలిక్కి తేవచ్చునన్న అభిప్రాయంతో ఆయా శాఖామాత్యులు ముందు ముందుగానే ఆయా శాఖోద్యోగులకు తెలియ చేస్తారు. ఇందులో ఆశ్చర్యమేముంది?

"నాకు తెలుసురా! ఇందులో ఆశ్చర్య పడడానికేముందని ఆలోచిస్తున్నావు. నిజమే!—సహజత్వములో ఎంత వెదికినా ఆశ్చర్యానికి తావుండదు. అయితే ఆశ్చర్యపడవలసినది ఎక్కడంటే—స్థానిక శాసన సభా సభ్యుడు ఓ రెండు మూడు శాఖలకు మొగుడై కూర్చున్నాడు!"

శాసన సభా సభ్యుడికి మంత్రికి సంబంధ బాంధవ్యాలు ఉండవచ్చు. అది సహజం. కానీ మంత్రి రావడానికీ—శాసన సభా సభ్యుడు మొగుడయి కూర్చోవడానికి సమన్వయం కుదరక ఆలోచిస్తున్నాను.

"మహానుభావా! బుర్ర బద్దలు కొట్టుకోవద్దు. చెబుతున్నది సాంతం విను. ఎవరికయినా వినిపిస్తే గాలిలో కలిసిపోతుంది. నీ చెవిని వేస్తే అది పది మంది బుర్రలకు పదును పెడుతుంది. అదే నా స్వార్థం."

అనుభవాలనుండి కథలు పుడితే—ఆ మాట నిజమేనేమో అనిపించింది.

"బాబూ! మనం తెలుగువాళ్లం. మనకు ఇంగ్లీషు అర్థమయినంత చక్కగా తెలుగు అర్థం కాదు. అర్థమయినా అర్థంకానట్లు నటించడములో గొప్పతనముంది. 'శాసన సభా సభ్యుడు!'"—అంటే, వాడు ఎవడు? అని అడిగినా అడుగుతారు మన వాళ్లు. అందుకే తెలుగువాడికి అర్థమయ్యే ఇంగ్లీషు ముక్కతే పలుక్కుందాం. అదే ఆశాసన సభా సభ్యుడు—అంటే ఎమ్మెల్లే ఫోన్ తీసుకొన్నాడు. మా ఆఫీసర్ని తగులుకొన్నాడు. 'వినండి ఆఫీసర్‌గారూ! మన మినిష్టరుగారు ఫలానా డేట్ మార్నింగ్ ఫ్లయిట్‌లో దిగుతున్నారు. వారికి సేవకం గొప్పగా జరగాలి. అట్‌లీస్ట్ హండ్రెడ్ గార్లండ్స్!...అఫ్‌కోర్స్! మనుష్యులంటారా? అది నాకు వదిలిపెట్టండి. ఆ తరువాత లంచ్. అంతా కలిస్తే మూడొందల మంది. అంతకుమించి ఉండదనుకొంటాను. ఉన్నా అడ్జస్ట్ చేసుకుందాం. వెజీ అండ్ నాన్ వెజ్ సెపరేట్‌గా నీట్‌గా తయారుచేయించాలి. అన్నింటికంటే ముఖ్యం వింటున్నారు కదూ! ఈ ఫారం కోళ్లు రుచి ఉండి చావవ్!—నాటు కోడి రుచే రుచి!!—విన్నారుగదూ! జాగ్రత్త!....ఏ మాత్రం పొరపాటు జరిగినా కొంప అంటుకపోతాయ్. ఇంతవరకే మీకు. మిగతా మీటింగు వూరేగింపు ఏర్పాట్లు మరొక డిపార్టుమెంటుకి అప్పచెబుతున్నాను. యు డోన్ట్ వరి!"

ఎమ్మెల్లే ఫోను పెట్టేశాడు!...ఆఫీసర్ తల పట్టుకున్నారు!!

ఆ తరువాత ఆలోచించే వ్యవధిలేక—ఆలోచించినా గత్యంతరం లేదు గనుక ఆఫీసర్ ఆఫీసుమీదపడ్డాడు. ఆఫీసు వూరిమీదికి తరలింది. నేను తరలాను—వూరిమీదికి కాదు అయితే ఈ వేడుకలను చూడడానికి.

సుందరం కాసేపు ఆగాడు. వూపిరి పీల్చుకోవడానికి కాదు. తాను కండ్లారా చూచిన వేడుకలకు ఎలా ఒక సమగ్ర సుందర స్వరూపాన్ని సంతరించాలో అని.

"ఒరే! వేడుకల్ని చూడడానికి వెళ్ళానంటే కేవలం వేడుకల్ని చూడడానికి ప్రేక్షకుడుగా వెళ్ళానని అపోహ పడేవు. కాదు బాబూ కాదు. మా ఆఫీసర్‌గారేమో మంత్రిగార్ని 'రిసీవ్' చేసుకోవడాని కయితే నేనేమో ఆఫీసరుగారి కనుసన్నల్లో మెలగడానికి."

విషయాన్ని ఇనుములా సాన వేసేసరికి విసుగు పుట్టింది. పుట్టింది పుట్టినట్లుండకుండా మొగంలో పొరాడడానికి ప్రారంభించిం దా విసుగు.

"అదో నువ్వు విసుగు పడుతుండావురా. అలాగయితే ఇదేమూడు ముక్కల్లో ముగించి పారేస్తాను."

కాలికి వేస్తే తలకు, తలకు వేస్తే కాలికి సుందరం తత్వం. అందుకే మాకు ఇద్దరికీ చుక్కెదురు. అందుకే నేను వ్యక్తం కాకూడదని జాగ్రత్త పడ్డాను.

"చూడు బాబూ! వందల పూల మాలలు మోసుకుని ఒక్క గంట ముందుగానే విమానాశ్రయానికి వెళ్ళాను ఆఫీసరుతో కలిసి. అప్పటికే అక్కడికి కార్ల మీద చేర వేయబడ్డ ఖద్దరుధారులకు ఒక్కొక్కరి చేతికి ఒక్కొక్క పూలమాల అంద చేశాము. ఎమ్మెల్లేగారేమో ఎవరు ముందుండాలి? ఎవరి వెనక ఎవరుండాలి? ఎవరి తరవాత ఎవరు పూలమాలలు వేయాలి? అన్న అంశం మీద అనుయాయులతో కలిసి చాలా సేపు తర్జన భర్జనలు చేసి ఒక నిర్ణయానికి చేరుకున్నాడు. ఆ తరవాత ఆ వంద మందిని ఒక చోట చేర్చి తమ నిర్ణయాన్ని మూన గుచ్చినట్లు వివరించారు.

అస్మత్ ప్రమాణిత పుస్తకాలు
అనేక లక్షల మంది ఎంచుకునేవి

| | రూ. |
|---|---|
| గల్ఫ్ సర్వీస్ సమాచార గైడు | 35/- |
| రేడియో అండ్ ట్రాన్సిస్టర్ గైడు | 15/- |
| టివి సర్వీసింగ్ మేడ్ ఈజీ | 20/- |
| 300 కుటీర పరిశ్రమల గైడు | 30/- |
| సెక్స్ అట్లాస్ (యు.ఎస్.ఏ ప్రచురణ) | 15/- |
| పడక గదిలో 68 రంగుల ఫోటోలు | 15/- |
| పురుషుడు స్త్రీని వశపరచుకునే విధానం | 15/- |
| కామ సూత్రాలు (వాత్స్యాయన) | 15/- |
| కోక శాస్త్రం (112 బొమ్మలతో) | 15/- |
| 144 రహస్య కెమెరా ఫోటో అల్బమ్ | 30/- |

మీ ఆర్డరుతో బాటు. దయచేసి. పోస్టేజి మరియు పేకింగ్ లకుగాను రు. 4/- అడ్వాన్సు పంప గోరెదము.


RAJKAMAL PRAKASHAN
(3 B) ALIGARH 35

ఉచితం ఉచితం ఉచితం

తెల్లమచ్చలు

మా ఆయుర్వేద చికిత్స మచ్చలను తొలగిస్తుంది. మా ఔషధాలను క్రమం తప్ప వాడటంతో చాల కొద్దికాలంలోనే మచ్చల రంగు మారింది. మీరు కూడ మా చికిత్సను తప్పక పరీక్షించాలి. ఒక బుడ్డి మందు, ఉచితంగా ఇవ్వబడుతుంది. వెంటనే వ్రాయండి.

Gautam Chikitsalaya (SDP)
P.O. Katrisarai (Gaya)



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు కలవు. స్త్రీ పురుష వంధ్యాదోషనివారణ నిపుణులు. ఉచిత వివరములకు

శ్రీ నాగార్జున మూలికకుటీరం
రైల్వే సేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి - 2.

ఇద్దరు లార్బీలు పంజరంలో లేని కాలర్లను సర్దుకున్నాయి.

విమానం దిగింది. దిగిన విమానం నుండి మంత్రిగారు దిగారు. ఉదయభానుని పసిడి ఛాయల్లో మంత్రిగారు మిసమిస లాడుతున్నారు పొట్టు వలిచిన ఉల్లగడ్డ లాగా. ఆయన ధరించిన ఖరీదయిన సిల్కు తళతళ లాడుతుంది, సూర్యరశ్మితో మెరుస్తున్న నీటి అలల్లాగ. ఆయన రాకతో జనం మెచ్చుకుందా? వే ముందా? అని తొక్కుకుని తోసుకుని ఎలాగో పూలహారాలు మంత్రిగారి మెడలో బరువుతో మురిసి పడింది.

పద్ధతి పద్ధతిగానే మిగిలి పూలహారాలు కార్యక్రమం ఒక గుద్దులాటగా తేలేసరికి ఎమ్మెల్లేగారికి ఎక్కడలేని కోపం వచ్చింది. అయితే మంత్రిగారున్న కారణంగా పెత్తనం చలాయించ లేకపోయింది.

మంత్రిగారి కార్యక్రమం ప్రారంభమయింది. మంత్రిగారి కారు ముందు. వెనక జీపులు, వాన్లు, కార్లు—అది చూడడానికే జనం బారులు తీరారు. ఆయన అమృత హస్తాలతో కొన్నింటిని ప్రారంభించారు. కొన్నింటికి శంఖుస్థాపన చేశారు. ఇలా ఎన్నో ఎన్నెన్నో. వాటి వివరణ అవసరం లేదు కానీ మంత్రిగారు ఒక 'మాలపల్లె' దగ్గర నిలబడ్డారు. ఆ పల్లె పనికి ఆహార పథకంతో నిర్మించిన పల్లె. దాదాపు ఒక ఇరవై గుడిసెలు. ఎటు కొలిచినా పది అడుగులకు మించని గుడిసెలు. ఆ గుడిసెలో దూరారు మంత్రిగారు. 'ఆహా. అద్భుతం.' ఈ గుడిసెను చూస్తుంటే ఇక్కడే ఉండి పోదామని పిస్తుంది అన్నారు. గుడిసెలు కట్టుకోవడంతో వాటంతట అవేగా ఏర్పడిన రోడ్ల విశాలత్వాన్ని అభినందించారు. అంతే ఆ గుడిసె మంత్రిగారి బంగళాలోని కక్కసుతో పోల్చితే ఎన్నో వంతు అన్న సంగతినే మరిచిపోయారు.

అక్కడే కడుపు రగిలింది.

ఇక మధ్యాహ్నం లంచ్.

మిగిలిందీ పారేసిందీ ఆకుల్లో వదిలిందీ లెక్క గడితే ఒక సామాన్య పాటి నాలుగు కుటుంబాలు చక్కగా ఒక వారం రోజుల పాటు పూట గడుపుకుని ఉండేవి!

రాత్రి మంత్రిగారిని వూరేగించారు. వారిని కూర్చుండ బెట్టడానికి కట్టిన చంద్రబింబం... వారి వైభవ ప్రాభవాల్ని ఇనుమిక్కుటంగా వెదజల్లడానికి వెలిగించిన విద్యుద్దీపాల హారాలు. కాల్చిన మందు సామానులు... బ్రహ్మోత్సవంలో ఏడుకొండలవాడి వూరేగింపు బలాదూర్... నాసారాలతో వాడి కండ్లు కప్పేసినారు కానీ వాడి కంట పడి ఉంటే నిజంగా సిగ్గు పడి ఉండేవాడు.''

ఆ నాటి వేడుకల్ని మరలా ఒకసారి మననం చేసుకునేసరికి సుందరం తన్మయత్వంతో తేలిపోతున్నాడు. అతని గుండెల్లో రైళ్ళు పరిగెత్తడానికీ దీనికి సమన్వయం దొరకక నేను సతమత మయిపోతున్నాను.

''బాబూ! ఒక్క మంత్రిగారు ఒక్క రోజు ఒక్క ప్రాంతంలో పర్యటిస్తే దాదాపు పదివేల రూపాయలు హారతి కర్పూరంలా హరించుకుని పోయాయి! అది ప్రజల సొత్తు. అతడు ప్రజా నాయకుడు. ఈ మాట మనసులో మెదిలినప్పుడంతా గుండెల్లో రైళ్ళు పరుగెత్తడ మంటే బాగా అర్థమవుతాందిరా.''

మంచి మనిషి సుందరం! మంచిగానే ఆలోచించాడు. అయితే అతడు బదిలీ కావడానికి కారణం మాత్రం వూహ కందలేదు.

''ఒరే పిచ్చితండ్రీ! చెబుతున్నా విను! ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగించడానికి వసూలు చేయవలసిన పదివేల రూపాయల్ని రెండు డిపార్టుమెంట్లు సమభాగాలుగా నిర్ణయించుకుంటే నా డిపార్టుమెంటు వాటిలో నా వంతు నిర్ణయించారు. నా తిప్పలు నన్ను పడమన్నారు. నా సంగతి నీకు తెలుసుకదా? చేతకాదంటే కాదన్నాను. అంతే కాదు. అన్యాయమని కొందరితో వాదించాను. నా చేతకాని తనాన్ని ఎవరి చెవులో ఎవరు వూదారో? ఎప్పుడు వూదారో? ఎలా వూదారో?—నా కయితే తెలియదుకానీ — నాకు తెలిసిందంతా నేనీ దినం తిరక్కముందే ఈ వూరు వదిలి వెళ్ళాలి? దీని నేమంటారండీ—తెలుగులో 'బదిలీ' అంటూ అర్థం కాకపోతే ఇంగ్లీషులో చెబుతా విను. 'ట్రాన్స్‌ఫర్!'

ఉన్నట్లుండి ఆగిపోయాను!

అప్పటికే మాముందు చాలా కార్లు... సైకిళ్ళు ఆగి ఉన్నాయి. ఒక గుంపు జనం గుమిగూడి వేడుక చూస్తున్నారు.

ఆ యిరుకు దారిలో అటు వెడుతున్న లారీ... ఇటు వస్తున్న రిక్షా ఇరుక్కున్నాయి. ఏమాత్రం లారీ కదలి ఉండినా రిక్షా పచ్చడి పచ్చడి అవడమే గాదూ — ప్రాణాలకు ముప్పుకూడా వాటిల్లి ఉండేది. ఆ లారీ గాలి పోకేసరికి రిక్షా చక్రం మూతి మూడు వంకర్లు తిప్పింది — మగడిచేత దెబ్బతిన్న ఇల్లాలి లాగా!

రిక్షావాడి తప్పంటాడు లారీవాడు! ... లారీ వాడి తప్పంటాడు రిక్షావాడు!!

''నావరికి బాడుగ కట్టేదే దినగండం మారేం డ్లాయిన్నుగా ఉంటే ఇంక నేనీ సెక్కారంతో యాడ సచ్చేది?'' అని ఏడుస్తూ లారీ కడ్డం పడ్డాడు రిక్షావాడు.


బీడీ ముక్కని కరచి పండ్ల సందు పట్టి గొంతు బిగపట్టి 'నీ యబ్బతో చెప్పుకోబోరా!' అని నొక్కి నొక్కి పలుకుతున్నాడు లారీ డ్రైవరు.

లారీ వెనుక అందమయిన ఒక అంబాసిడర్ కార్! అందమయిన అంబాసిడర్ కార్లో ఖరీదయిన సిగరెట్టు కాలుస్తూ ఒక రాజకీయ నాయకుడు! ఆ కార్లో అలా నిలబడి ఆ దృశ్యంవైపు చూస్తున్నాడు చాలా తేలిగ్గా! సిగరెట్టు పీల్చినంత హాయిగా!!

రెండు మూడు రోజుల క్రిందట! ఎన్నికల ప్రచారంకోసం ఏర్పాటయిన ఒక బహిరంగ సభలో ఆ మహానుభావుడు— దేశంలో జరుగుతున్న అన్యాయాల్ని వివరించారు. అరికట్ట వలసిన విధానాల్ని ఏకరువు పెట్టాడు. చప్పట్లు కొట్టించు కొన్నాడు. అయితే కంటి ముందరి దృశ్యంతో అతడేమాత్రం తొణక లేదు. బెణక లేదు. చిన్న చిన్న విషయాల్ని పట్టించుకోకపోవడం— రాజకీయ నాయకుల ప్రత్యేకత ఏమో!

నా వళ్ళు మండింది!

తాజా వార్తలకు
ఆంధ్రప్రభ
చదవండి



బ్రాంచి 5/1వ లైను, బ్రాడీపేట, గుంటూరు—2




ఉచితం! ఉచితం !!

తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగ వివరాలు వ్రాసి ఉచితంగా ఒక ప్యాకెట్ మందు పొందండి.

**LALIT AYURVEDIC PHARMACY (AW)**
**P.O. Katri Sarai (GAYA)**

"ఇంటి ముందర జరుగుతున్న అన్యాయాల్ని అరికట్టలేని ఈ మనుష్యులు దేశాన్ని ఉద్ధరించ బోతారంట! ... సిగ్గు లేకపోతేసరి ... ఛీ! ఛీ!"

నా గొణుగుడు సుందరం చెవిని పడింది.

"బాబూ! ఇప్పుడీ నాయకుడు న్యాయాన్యాయ పరిశీలన చేయాలని నీ భావన కదూ? అదే పొరపాటు. ఇక్కడ నీవు గ్రహించవలసిన సత్యమొకటి ఉంది. ఈ నాయకుడు ఎన్నికలలో నిలబడుతున్నాడని నీకు తెలుసు! ... లారీ డ్రైవరికి వోటు ఉందని నీకు తెలుసు! ... రిక్షావాడికి కూడా వోటు ఉందని నీకు తెలుసు! వోటు విలువ ఇచ్చే వాడికంటే పుచ్చుకునే వాడికి బాగా తెలుసు! అందుకే ఆ ఇద్దరి వోట్లు ఆతనికి కావాలి. న్యాయం చెప్పి నిష్ఠూర పడమంటావా? నొప్పించక తానొవ్వక వాళ్ళ వోట్లు లాగమంటావా?"

ఇప్పుడు నా గుండెల్లో రైళ్ళు పరుగెత్తాయి. దేశం ఈలాంటి నాయకుల చేతుల్లో పడి ఏమై పోతుందో?—అని.

*



MCA-TT-60 Tel R